క్లుప్తంగా

న్యాక్ శిక్షణ కేంద్రం సందర్శన

మోర్తాడ్: న్యాక్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం భీమ్‌గల్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ప్రభుదాస్, బోధన్ లేబర్ అసిస్టెంట్ ఆఫీసర్ నరేందర్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వృత్తి నైపుణ్య శిక్షణ తీసుకున్న వారికి కలిగే ఉపయోగాల గురించి వివరించారు. శిక్షణ అభ్యర్థులకు ఆప్రాన్, రికార్డ్ బుక్స్ అందజేశారు. న్యాక్ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్, భీమ్‌గల్ సెంటర్ ఇంచార్జ్ దిలీప్ గౌడ్, ట్రైనర్ పుష్ప పాల్గొన్నారు.

దుర్వినియోగంపై విచారణ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై డీఎల్‌పీవో శివకృష్ణ బుధవారం విచారణ చేపట్టారు. మాజీ సర్పంచ్ సట్లపల్లి సవిత నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు వీడీసీ సభ్యులు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎల్‌పీవో వచ్చి విచారణ చేపట్టారు. రికార్డులను పరిశీలించి నివేదికను డీపీవోకు సమర్పించనున్నట్లు డీఎల్‌పీవో, వీడీసీ సభ్యులకు తెలియజేశారు. ఎంపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

నియామకం



బోధన్‌టౌన్(బోధన్): సభ్యత్వ సమోదు కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్‌ను నిర్మల్ జిల్లా ప్రభారిగా రాష్ట్ర పార్టీ నియమించింది. తనకు అప్పగించిన బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వహిస్తానని అడ్లూరి శ్రీనివాస్ తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణ సీఐగా వెంకటనారాయణ బుధవారం బాధ్యతలను చేపట్టారు. పట్టణ సీఐగా విధులు నిర్వహించిన వీరయ్య బదిలీపై నిజామాబాద్ ట్రాఫిక్ సీఐగా వెళ్లారు. నిజామాబాద్ ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు నిర్వహించిన వెంకట నారాయణ బోధన్ పట్టణ సీఐగా వచ్చారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి



ఆర్మూర్: రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు భారీ వర్షాలతో అతలాకుతలం అవుతున్నందున వరద బాధితులను ఆదుకోవడానికి జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి వి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాల్లో ప్రజలు నష్టపోతుంటే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కేవలం రెండు జిల్లాల కలెక్టర్లకు లేఖలు రాసి చేతులు దులుపుకోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా నాయకులు సారా సురేష్, కే.రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులు

పెర్కిట్(ఆర్మూర్): గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసింది. ఆర్మూర్ మండల స్థాయి ఉత్తమ పీజీహెచ్‌ఎంలుగా ఎం శ్రీనివాస్(జెడ్పీహెచ్‌ఎస్ తెలుగు మీడియం, పెర్కిట్), టి.కవిత(జెడ్పీహెచ్‌ఎస్, కోమన్‌పల్లి) ఎంపికయ్యారు. అలాగే ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంలుగా పర్వీన్ సుల్తానా(ఎంపీపీఎస్, అంకాపూర్) ఎంపికయ్యారు.

స్కూల్ అసిస్టెంట్లు..

గంగాధర్(పీడీ, చేపూర్, జెడ్పీహెచ్‌ఎస్), ఆర్.శ్రీనివాస్(బయోసైన్స్, జెడ్పీహెచ్‌ఎస్, అంకాపూర్), డి.రాజేశ్(బయోసైన్స్, జెడ్పీహెచ్‌ఎస్, గోవింద్‌పేట్), డి.అనంత్ రావు(ఇంగ్లిష్, జెడ్పీహెచ్‌ఎస్, తెలుగు మీడియం, పెర్కిట్), జి.రాజేందర్(ఇంగ్లిష్, జెడ్పీహెచ్‌ఎస్, ఫత్తేపూర్), ఎస్.గోవర్ధన్(ఇంగ్లిష్, మగ్గిడి) కె.అనిల్ కుమార్(గణితం, మగ్గిడి) అఫ్షాన్ తస్నీమ్(ఫిజికల్ సైన్స్, జెడ్పీహెచ్‌ఎస్, గర్ల్స్, ఆర్మూర్), డి.శ్రీనివాస్(ఫిజికల్ సైన్స్, బాలుర ఉన్నత పాఠశాల, ఆర్మూర్) ఎంపికయ్యారు.

ఎస్జీటీలు...

బి.జ్యోతి(కమలా నెహ్రూ కాలనీ, ఆర్మూర్), ఎస్.సాయిరాం(ఎంపీపీఎస్, రాంమందిర్), జె.అనురాధ(ఎంపీపీఎస్, నవనాథపురం, ఆర్మూర్), వి.సునీత, (ఎంపీపీఎస్, వడ్డెర కాలనీ, ఆర్మూర్), కె.నరేందర్(జెడ్పీహెచ్‌ఎస్, ఆలూర్), బాలానంద్(ఎంపీపీఎస్, రాంపూర్), జి.రాజు(ఎంపీపీఎస్, జిరాయత్ నగర్, ఆర్మూర్) ఎంపికయ్యారు.

నీట మునిగిన పొలాలు.. దెబ్బతిన్న రోడ్లు

- భారీ వర్షాల ప్రభావం
- పలు చోట్ల కూలిన ఇళ్లు



బోర్గాంలో నీట మునిగిన పంటలను చూపుతున్న రైతులు



ఆర్మూర్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు



పరిశీలిస్తున్న ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్ సంగీత



బోధన్ టౌన్: శక్కర్‌నగర్ కాలనీలో జేసీబీతో దెబ్బతిన్న ఇళ్లను కూలుస్తున్న బల్దియా సిబ్బంది



బోధన్ మండలం హంగర్గ గ్రామ శివారులో వరద నీట మునిగి ఉన్న సోయా పంట



నందిపేటలో చెరువును తలపిస్తున్న పంటపొలాలు



నాళేశ్వర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపు నీటిని పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు



చిక్లీలో కూలిన పెంకుటిల్లును పరిశీలిస్తున్న ఆర్ఐ షఫీ



నందిపేట: తల్వేద- నాళేశ్వర్ మార్గంలో దెబ్బతిన్న రోడ్డు

సాక్షి నెట్‌వర్క్ : నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలో పలు చోట్ల పంట పొలాలు నీట మునిగాయి. చాలా చెరువులు అలుగు పారుతున్నాయి. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పాటు పలు చెరువులకు గండి పడ్డాయి. గ్రామాల్లో రోడ్లు కూడా ఘోరంగా దెబ్బతిన్నాయి. నందిపేట మండలం తల్వేద–నాళేశ్వర్ గ్రామాల మధ్య రోడ్డుపై భారీగా నీరు ప్రవహించడంతో రోడ్డు ధ్వంసమైంది. అలాగే గోదావరి ఉధృతి కారణంగా నవీపేట మండలంలోని బినోల–నందిగామ రహదారిపై వరద నీరు నిలవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈ ప్రాంతాలను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. మాక్లూర్ మండలంలోని మాణిక్‌భండార్ చౌరస్తా వద్ద వర్షపు నీటి కారణంగా 63వ నంబర్ జాతీయ రహదారి జలమయం అయింది. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది. గంటల తరబడి వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నవీపేట మండలం నాళేశ్వర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలిచి తరగతి గదులలోకి వెళ్లేందుకు వీలు కాకపోవడంతో బుధవారం పాఠశాలకు సెలవు ప్రకటించారు. బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలో శిథిలావస్థకు చేరి స్వల్పంగా కూలిన ఇళ్లను బల్దియా అధికారులు జేసీబీతో కూల్చివేశారు.

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరాలనుకునే ఎస్సీ విద్యార్థినుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. చంద్రిక మంగళవారం తెలిపారు. బీఎస్సీ, బీజెడ్‌సీ, ఎంజెడ్‌సీ, ఎంఎస్‌టీఎస్, ఎంపీసీ, బీకాం, బీఏ(హెచ్‌ఈపీ) గ్రూపుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థులు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని కళాశాలకు వచ్చి సీటును పొందవచ్చని సూచించారు. ఈ నెల 9 లోపు దరఖాస్తు చేసుకోవాలని, అన్ని ధ్రువీకరణ పత్రాలతో కళాశాలకు రావాలని సూచించారు.

ఆరో తరగతిలో ప్రవేశానికి..

నవీపేట: నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎంఈవో గణేష్‌రావ్ బుధవారం తెలిపారు. ఆసక్తి గల తల్లిదండ్రులు ఈనెల 15 లోపల తమ చిన్నారుల పేరిట దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2013 మే 1 నుంచి 2017 జులై 31 మధ్యలో జన్మించిన విద్యార్థులు అర్హులు.

పీఆర్‌టీయూ కార్యవర్గం ఎన్నిక

రుద్రూర్: కోటగిరి మండల పీఆర్‌టీయూ కార్యవర్గాన్ని బుధవారం జిల్లా బాధ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బర్ల సాయిలు, ప్రధాన కార్యదర్శిగా ఉదయ్ చందర్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎండీ పాషా, మహిళ ఉపాధ్యక్షులుగా సుమన సుచిత్ర, కార్యదర్శిగా మోతిపేట రాజును ఎన్నుకున్నారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఈ. శంకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శానం సాయిలు, డివిజన్ ఇన్‌చార్జి అంబెల్లి శంకర్, ఎంఈవో నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సుల సంఖ్య పెంచాలి



బస్సులో మహిళలతో మాట్లాడుతున్న గోదావరి

ఆర్మూర్: ఆర్టీసీ డిపోల పరిధిలో రద్దు చేసిన బస్సులను పునరుద్ధరిస్తూ బస్సుల సంఖ్యను మరింతగా పెంచాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు గోదావరి డిమాండ్ చేశారు. ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె బస్సులో మహిళలనుద్దేశించి మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సులను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు బస్సులను రద్దు చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను తెలియజేస్తూ సంతకాలు సేకరించి తెలంగాణ ఆర్టీసీ ఎండీకి వినతి పత్రం అందజేస్తామన్నారు. సంఘం ఉపాధ్యక్షులు సత్తక్క, జిల్లా నాయకురాలు నర్సక్క, తదితరులు పాల్గొన్నారు.

వరద ఉధృతిని పరిశీలించిన ట్రైనీ ఐఏఎస్



స్థానిక అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న ట్రైనీ ఐఏఎస్ అధికారి సంకేత్

రెంజల్(బోధన్): గోదావరి నదిలో వరద ఉధృతిని బుధవారం ట్రైనీ ఐఏఎస్ అధికారి సంకేత్ కుమార్ పరిశీలించారు. నది పరివాహక ముంపు గ్రామాల్లో తీసుకుంటున్న చర్యలు, పక్కన గల మహారాష్ట్రకు వెళ్లే ప్రయాణీకుల రాకపోకలకు తీసుకున్న ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. వరద మరింత పెరిగితే తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రావణ్, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి



మాట్లాడుతున్న ఏబీవీపీ నగర కార్యదర్శి ప్రవీణ్

బోధన్‌టౌన్(బోధన్): బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఏబీవీపీ నగర ప్రధాన కార్యదర్శి కునాల్ డిమాండ్ చేశారు. బుధవారం బోధన్‌లో కునాల్ మాట్లాడారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా శాఖా మంత్రిని నియమించి డైట్ కళాశాలల్లో ప్రిన్సిపాల్, అధ్యాపక పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. వర్ని: పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నగర కార్యదర్శి ప్రవీణ్ డిమాండ్ చేశారు. వర్నిలో ఏబీవీపీ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నాశనం చేసిందని ఆరోపించారు.నేతలు సంజయ్, మహేష్, విష్ణు, వినోద్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



పరిసరాలను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో శివకృష్ణ

బాల్కొండ: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో శివకృష్ణ సూచించారు. బుధవారం చిట్టాపూర్‌లో ఆకస్మికంగా పరిసరాలను పరిశీలించారు. సానిటేషన్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీవో గంగామోహన్, జీపీ సిబ్బంది ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

నందిపేట్(ఆర్మూర్): ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని నందిపేట మండల ప్రత్యేక అధికారి జగన్నాథచారి సూచించారు. నందిపేట పీహెచ్‌సీని ఆయన బుధవారం ఎంపీడీవో శ్రీనివాసరావుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి ఆస్పత్రికి వచ్చే రోగుల వివరాలను తెలుసుకున్నారు.

కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి

నందిపేట్(ఆర్మూర్): భారీ వర్షాల నేపథ్యంలో గ్రామ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని నందిపేట ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం నందిపేట మండల కేంద్రంలో ఎల్‌ఆర్‌ఎస్, సీజనల్ వ్యాధుల గురించి గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పారిశుధ్య లోపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారి జగన్నాథచారి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

కొండ్రి కాలువ పరిశీలన

రెంజల్(బోధన్): రెంజల్‌లోని కొండ్రి కాలువను ఇరిగేషన్ ఏఈతో పాటు బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఇటీవల ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి కాలువ సమస్యను స్థానిక నేతలు వివరించారు. దీంతో ఎమ్మెల్యే సూచన మేరకు కాలువను పరిశీలించారు. మరమ్మతులకు అవసరమైన అంచనాలు రూపొందించాలని బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్‌యాదవ్, నాయకులు ఏఈకి వివరించారు. ఎడపల్లి మండలం బ్రహ్మణపల్లి చెరువు నుంచి రెంజల్ పెద్ద చెరువుకు నీరందించే కొండ్రి కాలువ కింద వందల ఎకరాల ఆయకట్టు ఉందని నాయకులు పేర్కొన్నారు.

సమస్త జీవకోటికి శివుడే ఆధారం

బోధన్: సమస్త జీవకోటికి శివుడే ఆధారమని, అనునిత్యం శివపంచాక్షరి మంత్రం జపిస్తే సకల శుభాలు కలుగుతాయని మహారాష్ట్ర ప్రాంత తమ్లూర్ మఠాధిపతి 108 షటస్థల బ్రహ్మ శివానంద శివాచార్యులు ప్రబోధించారు. పట్టణ కేంద్రంలోని జంగం గల్లీలో గల పురాణే(ఫొడయ్య) మఠంలో శ్రావణ మాస ముగింపు మహోత్సవ కార్యక్రమంలో మఠాధిపతి ప్రవచనాలు చేశారు. అనంతరం గురుపాద పూజ, భజన కార్యక్రమాలు కొనసాగాయి. సుంకిని మహారాజ్ సిద్దేశ్వర స్వామి, రాజేంద్రఅప్ప, పురాణే అజయ్ కుమార్, వీరశైవ లింగాయత్, జంగమ సమాజ్ పట్టణ ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రావణమాస ముగింపు కార్యక్రమం



బోధన్‌రూరల్: పట్టణంలోని చక్రేశ్వర శివాలయంలో వీరశైవ సమాజ్ భజనమండలి ఆధ్వర్యంలో శ్రావణమాస ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భజనమండలి ప్రతినిధులు, ప్రముఖులు, అర్చకులకు సన్మానాలు చేసి మహా ప్రసాద వితరణ చేశారు.

ఎన్‌డీసీసీ బ్యాంకు భవన నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ రమేశ్ రెడ్డి

నందిపేట్(ఆర్మూర్): గ్రామీణ ప్రాంత రైతులకు సహకార సేవలందించేందుకు ఎన్‌డీసీసీ బ్యాంకులను విస్తరిస్తున్నట్లు జిల్లా సహకార కేంద్రం అధ్యక్షుడు కుంట రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం కుద్వాన్‌పూర్ సొసైటీ పరిధిలోని వన్నెల్ కే గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్‌తో కలిసి ఎన్‌డీసీసీ బ్యాంకు నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారిని కుద్వాన్‌పూర్ సొసైటీ చైర్మన్ కార్తీక్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కలిసి ఘనంగా సన్మానించారు. బ్యాంకు పాలకవర్గ సభ్యులు శరత్, రమేష్ పాటిల్, సాయరెడ్డి, భూమన్న, లింగయ్య, ఆనంద్, బ్యాంకు ముఖ్య కార్యవర్గ నిర్వహణాధికారి నాగభూషణం, డొంకేశ్వర్ సొసైటీ చైర్మన్ భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను త్వరగా సిద్ధం చేయాలి



పెర్కిట్(ఆర్మూర్): స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఓటరు జాబితాను త్వరగా సిద్ధం చేయాలని జెడ్పీ సీఈవో బి.ఉష అధికారులకు సూచించారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఓటరు జాబితాపై మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ఓటరు జాబితా ఆధారంగా గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు గదుల పనులను పరిశీలించారు. ఎంపీడీవో సాయిరాం, ఎంపీవో శ్రీనివాస్, డీఎల్‌పీవో శివకృష్ణ, పీఆర్ ఏఈ నితీష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న బోధన్ ఏసీపీ శ్రీనివాస్

రుద్రూర్/బోధన్: శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ రావు సూచించారు. రుద్రూర్, ఎడపల్లి మండలాల్లో బుధవారం ఏర్పాటు చేసిన శాంతికమిటీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాలకు సంబంధించిన వివరాలు పోలీస్‌స్టేషన్‌లో తెలియచేయాలని సూచించారు. అలాగే కోటగిరి పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో రుద్రూర్ సీఐ జయేష్ రెడ్డి మాట్లాడారు. కలిసిమెలిసి పండుగలు జరుపుకోవాలని సూచించారు. స్థానిక సీఐలు, ఎస్సైలు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 -	తంగలాన్ (తెలుగు) - 11.50, కమిటీ కుర్రోళ్లు - 3.10, ఆయ్ (తెలుగు) - 6.25, డిమోంటీ కాలనీ 2 - 9.30
స్క్రీన్-2 -	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ (తెలుగు)- 11.15, 3.00, 6.45, 10.30
స్క్రీన్-3 -	సరిపోదా శనివారం - 1030, 2.05, 5.40; ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ - 9.15
స్క్రీన్-4 -	సరిపోదా శనివారం- 11.30, 3.05, 6.40, 10.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సరిపోదా శనివారం(తెలుగు)- 1.00, 4.10, 7.20, 10.30
స్క్రీన్-2	గ్రేటెస్ట్(తెలుగు)-12.45,7.05; గబ్బర్‌సింగ్(తెలుగు)- 4.10; కమిటీకుర్రోళ్లు(తెలుగు)-10.30
స్క్రీన్-3	గ్రేటెస్ట్(తెలుగు)-10.00,4.20, 10.30; గబ్బర్‌సింగ్(తెలుగు)- 1.25,7.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	తంగలాన్(తెలుగు)-11.50; సరిపోతు శనివారం-3.10,6.45,10.20
స్క్రీన్-2	స్త్రీ-2(హిందీ)-12.15,3.30,6.45, 10.00
స్క్రీన్-3	కాలం రాసిన కథలు - 10.05; కమిటీకుర్రోళ్లు(తెలుగు)-1.10, 10.45; నేను కీర్తన (తెలుగు) - 4.25; ఆయ్ (తెలుగు) - 7.40
స్క్రీన్ -4	సీతారాం సిత్రాలు (తెలుగు) - 9.40; సరిపోదా శనివారం (తెలుగు) - 12.30; తంగలాన్ (తెలుగు) - 4.05; డిమోంటీకాలనీ-2 -7.25,10.35
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	ది గోట్(తెలుగు)
నటరాజ్	గబ్బర్‌సింగ్ (తెలుగు)
విజయ్	గబ్బర్‌సింగ్ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,000	వెండి (కిలో)	86,800
22 క్యారెట్స్	68,268		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

హైడ్రా తరహా కమిషన్‌ను ఏర్పాటు చేయాలి

ఆర్మూర్: విద్యా వ్యవస్థలో సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా తరహాలో ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్ డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలమై కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని తరగతులకు హాజరయ్యే పరిస్థితి ఉందని విమర్శించారు. ఆర్మూర్ ఏరియా అధ్యక్షులు అనిల్ కుమార్, కార్యదర్శి నిఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

పడగల్ సొసైటీలో విచారణ

వేల్పూర్: పడగల్ సొసైటీలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళి బుధవారం విచారణ జరిపారు. సొసైటీలో నిధులు గోల్‌మాల్ జరిగాయని మాజీ చైర్మన్ కొట్టాల చిన్నారెడ్డి గత నెలలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయనను విచారణ అధికారిగా నియమించారు. 2014 నుంచి ఈ ఏడాది వరకు ఆడిట్ రికార్డులను పరిశీలించి నివేదిక అందజేస్తామని చెప్పారు.

మంజీర తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రుద్రూర్ (పోతంగల్): పోతంగల్ మండలంలోని మంజీర నది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మల్లయ్య సూచించారు. నిజాంసాగర్ నీటిని మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నందున నది తీర ప్రాంతంలోకి ఎవరూ వెళ్లవద్దని కోరారు.

రక్షిత మృతి ఘటనపై విచారణ జరిపించాలి

బోధన్: రుద్రూర్ శివారులోని అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని రక్షిత మృతి ఘటనపై విచారణ జరిపించి నిజానిజాలు తేల్చాలని కోరుతూ బుధవారం బోధన్ ఆర్డీవో ఆఫీసులో అధికారిణికి పీడీఎస్‌యూ జిల్లా ప్రతినిధులు వినతి పత్రం అందించారు. జిల్లా అధ్యక్షుడు గౌతం కుమార్, నేతలు కార్తీక్, సుధాకర్, తదితరులున్నారు.

గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

డొంకేశ్వర్(ఆర్మూర్): నూత్‌పల్లి బీసీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు జ్వరాలకు గురవుతున్న నేపథ్యంలో వైద్యారోగ్య సిబ్బంది బుధవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. విద్యార్థులందరికీ రక్త నమునాలు సేకరించి మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ విద్యాసాగర్, హెల్త్ సూపర్‌వైజర్ సునీత, సిబ్బంది సతీష్, దిలీప్‌కుమార్, జమున, యామిని, తదితరులున్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ

బాల్కొండ: ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులను గ్రామానికి చెందిన ముస్కు ముత్తెన్న రూ.20 వేల విలువ చేసే క్రీడా దుస్తులను అందించారు. పాఠశాల హెచ్‌ఎం గంగారాం దాతను అభినందించారు. కబడ్డీ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ ఉన్నారు.

పంట రుణ చెక్కుల పంపిణీ

బోధన్ : ఎడపల్లి మండలంలోని జాన్కంపేట సొసైటీలో బుధవారం 78 మంది రైతులకు పంట రుణాల చెక్కులను చైర్మన్ మిద్దె నరేందర్ పంపిణీ చేశారు. సొసైటీ డైరెక్టర్లు సాయిలు, లక్ష్మణ్, సీఈవో గంగారెడ్డి పాల్గొన్నారు.

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల సహకార సంఘం పరిధిలో రుణాలు మాఫీ అయిన రైతులకు మళ్లీ రుణాలను అందజేస్తూ అందుకు సంబంధించిన చెక్కులను బుధవారం చైర్మన్ గంగాధర్ చేతుల మీదుగా అందజేశారు. సీఈవో గంగాధర్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

బోధన్: సాలూర మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీలో ఇటీవల పోతుగంటి వీరయ్య ఇంట్లో ప్రమావశాత్తు వంట గ్యాస్ సిలిండర్ పేలిపోయి ఇల్లుతో పాటు వస్తువులన్నీ దగ్ధమైపోయాయి. దీంతో గ్రామ పెద్దలు, యువకులు బాధిత కుటుంబానికి దుస్తువులు, వంట పాత్రలు అందించి ధైర్యం చెప్పారు.

సన్మానం



సన్మానిస్తున్న బీజేపీ నేతలు

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ముస్త్యాల హరి కృష్ణను బీజేపీ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందికట్ల శ్రీనివాస్, సాలుర మండల అధ్యక్షుడు గోనే ప్రవీణ్, నాయకులు వాల్మీకి దీపక్ ఉన్నారు.